విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం 5
శ్రీ సత్యసాయి
శనివారం 24 జనవరి 2026

# జిల్లాలో ఉన్న ప్రాథమిక వైద్య అధికారులకు ఇమ్యునైజేషన్ మీద శిక్షణ కార్యక్రమం

అనంతపురం , జనవరి 23 (అనంత ప్రభ)
జిల్లా వైద్య ఆరోగ్య అధికారి అయిన డా. ఈ.బి. దేవి ఆదేశాల ప్రకారం ఈరోజు జిల్లాలో ఉన్న ప్రాథమిక వైద్య అధికారులకు ఇమ్యునైజేషన్ మీద శిక్షణ కార్యక్రమం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం లో నిర్వహించడం జరిగింది. ఇందు ముఖ్య ఉద్దేశ్యం.

అనంతపురం జిల్లాలో, ముఖ్యంగా గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో ఇమ్యునైజేషన్ (రోగనిరోధకత - టీకాల) వ్యవస్థను బలోపేతం చేయడం పిల్లల మరియు గర్భిణీల ఆరోగ్య సంరక్షణకు అత్యంత కీలకం.

ఇమ్యునైజేషన్ బలోపేతానికి ప్రధాన చర్యలు:

యూనివర్సల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని విస్తృతం చేయడం. ఇందులో బిసిజి, ఓపివి, పెంటావాలెంట్, రోటావైరస్, ఎంఆర్, మరియు పిసివి వంటి ముఖ్యమైన టీకాలు ఉన్నాయి.

మిషన్ ఇంద్రధనుష్: వ్యాక్సినేషన్ సకాలంలో తీసుకోని పిల్లలు మరియు గర్భిణీలను గుర్తించి, 100% వ్యాక్సినేషన్ సాధించడానికి ఇంటెన్సిఫైడ్ మిషన్ ఇంద్రధనుష్ నిర్వహించడం.

డిజిటలైజేషన్: కొవిన్ తరహాలో, సాధారణ ఇమ్యునైజేషన్ సేవలను డిజిటలైజ్ చేయడానికి ప్లాట్‌ఫారమ్‌ను ఉపయోగించడం. ఇది పిల్లల టీకాల రికార్డులను పర్యవేక్షించడానికి సం-ాయపడుతుంది.

వ్యాక్సిన్ నిల్వ మరియు రవాణా : టీకాలు పాడవకుండా ఉండేందుకు కోల్డ్ చైన్ వ్యవస్థను బలోపేతం చేయడం

అవగాహన కార్యక్రమాలు: వ్యాక్సిన్ల పట్ల ఉన్న సందేహాలను తొలగించి, ప్రాముఖ్యతను



వివరించడానికి ఆశా వర్కర్లు, ఆరోగ్య కార్యకర్తల ద్వారా అవగాహన కల్పించడం.

ఆయుర్వేద మరియు పోషకాహార మద్దతు: టీకాలతో పాటు, పిల్లల రోగనిరోధక శక్తిని పెంచడానికి తులసి, పసుపు, ఉసిరి వంటి ఆయుర్వేద అంశాలు మరియు పోషకాహారంపై అవగాహన కల్పించడం.

ముఖ్యమైన చిట్కాలు:
సకాలంలో టీకాలు: డాక్టర్ సూచించిన షెడ్యూల్ ప్రకారం టీకాలు వేయించడం చాలా ముఖ్యం.

రికార్డు నిర్వహణ: టీకాల కార్డును భద్రపరచడం.

తప్పిపోయిన టీకాలు: ఒకవేళ టీకా మిస్ అయితే, వెంటనే డాక్టర్‌ను సంప్రదించి క్యాచ్-అప్ టీకాలు వేయించడం. ఈ చర్యల ద్వారా అంటువ్యాధుల బారిన పడకుండా పిల్లలను రక్షించవచ్చు మరియు ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చు.

## కాలవ భరత్ ఆధ్వర్యంలో రాయదుర్గంలో ఘనంగా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు.



రాయదుర్గం , జనవరి 23 (అనంత ప్రభ)
రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐటి ఎలక్ట్రానిక్ ఠ కమ్యూనికేషన్ శాఖ మాత్యులు శ్రీ నారా లోకేష్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకొని రాయదుర్గం పట్టణంలో శుక్రవారం కాలవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2కే రన్ నిర్వహించారు. ప్రజారోగ్యం, క్రీడలపై అవగాహన కల్పించే ఉద్దేశంతో చేపట్టిన ఈ కార్యక్రమం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహం నుండి ప్రారంభమై, లక్ష్మీబజార్, వినాయక సర్కిల్ మీదుగా సీతా రామంజనేయ కళ్యాణ మండపం వరకు కొనసాగింది. కార్యక్రమంలో కాలవ ఫౌండేషన్ చైర్మన్ కాలవ భరత్ ఆధ్వర్యంలో యువత, విద్యార్థులు 800 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా 25 మందికి బహుమతులు అందజేశారు. అనంతరం స్థానిక బళ్లారి రోడ్ లోని స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహం వద్ద కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. స్థానిక శ్రీ వాసవీ కళ్యాణ మండపంలో విద్యార్థులచే విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి వర్యులు నారా లోకేష్ బాబు విద్యా రంగాభివృద్ధికి, విద్యార్థుల భవిష్యత్తుకు తీసుకుంటున్న చర్యలు, విద్యా రంగంలో చేపడుతున్న సంస్కరణలపై విద్యార్థులు తమ ప్రతిభను చాటుకోవడానికి అవకాశం కల్పించారు. వైజ్ఞానిక ప్రదర్శనలో 48 పాఠశాలకు గాను మొత్తం 180 మంది ప్రాజెక్టులు ప్రదర్శించారు. అందులో మొత్తం 30 మందికి బహుమతులు అందజేశారు. విద్యార్-థుల్లో ప్రేరణ, ఆశావహ దృక్పథం, సామాజిక బాధ్యతను పెంపొందించేందుకు ఈ ప్రదర్శన ఎంతగానో దోహదపడిందని కాలవ భరత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, మండల కన్వీనర్ కురుబ హనుమంతు, అధికార ప్రతినిధి పసుపులేటి నాగరాజు, పోరాళ్ల పురుషోత్తం, టశీకశాల హనుమంతు, అగ్రహారం కిరణ్, వేణు, ఇనాయత్ తదితరులు పాల్గొన్నారు

# రాయదుర్గానికి కొత్తగా మూడు విద్యుత్ సబ్ స్టేషన్లు

రాయదుర్గం , జనవరి 23 (అనంత ప్రభ)
రాయదుర్గం నియోజకవర్గానికి కొత్తగా మూడు విద్యుత్ సబ్ స్టేషన్ల మంజూరుకు మంత్రి హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు పేర్కొన్నారు. వెలగపూడిలోని సచివాలయంలో శుక్రవారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ను శుక్రవారం కలసి వినతిపత్రం సమర్పించినట్లు కాలవ శ్రీనివాసులు ఓ ప్రకటనలో తెలియచేశారు. రాయదుర్గం వినియోగదారులు నిరంతర తక్కువ వోల్టేజ్ సమస్యను ఎదుర్కొంటున్న విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడించారు. వాటితో పాటు విద్యుత్ అంతరాయాలను తరచుగా ఎదుర్కోవాల్సి వస-్తున్నట్లు తెలియజేశారు. వ్యవసాయ, గృహ అవసరాల పెరుగుదల కారణంగా ప్రస్తుతం ఉన్న 33/11 కేవీ సబ్‌స్టేషన్లు అధిక లోడుతో పనిచేస్తున్నాయనీ పేర్కొన్నారు. దీనివల్ల ముఖ్యంగా రైతులు తక్కువ వోల్టేజ్ సమస్యతో తీవ్రంగా నష్టపోతున్నారని, రాబోయే వేసవిలో మరింత పెరగనున్న వ్యవసాయ లోడును దృష్టిలో ఉంచుకుంటే, తక్షణ చర్యలు తీసుకోకపోతే పరిస్థితి మరింత దిగజారే అవకాశం ఉందని వివరించారు. ప్రస్తుతం అధిక లోడ్లు మరియు పొడవైన 33 కేవీ ఫీడర్ల కారణంగా అనేక సబ్‌స్టేషన్లలో రైతులకు రోజుకు 9 గంటల వ్యవసాయ విద్యుత్ సరఫరా అందించలేకపోతున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఉన్న 132/33 కేవీ రాయదుర్గం మరియు 132/33 కేవీ ఒబులాపురం సబ్‌స్టేషన్లు పూర్తిగా అధిక లోడుతో పనిచేస్తుండటంతో తరచుగా విద్యుత్ అంతరాయాలు ఏర్పడి, రైతుల జీవనాధారం దెబ్బతింటోందని పేర్కొన్నారు. రాయదుర్గం, కనేకల్, బొమ్మనహాల్ మండలాలలో నిర్వహించిన ప్రజా దర్బార్లలో అనేక మంది రైతుల నుండి ఫిర్యాదులు స్వీకరించడమైనదని వివరించారు. ఈ



పరిస్థితి నుండి బయట పడాలంటే నియోజవర్గంలో ఏడు సబ్ స్టేషన్ల నిర్మించాలని కోరారు. అయితే తొలి విడతగా మూడింటిని మంజూరు చేస్తామని మంత్రి గొట్టిపాటి రవి హామీ ఇచ్చారు.

గతంలో తన విన్నపం మేరకు నియోజకవర్గానికి 600 ట్రాన్స్ఫుర్మర్లను మంజూరు చేయటంతో రైతులకు చాలా ప్రయోజనం చేకూరిందని కాలవ గుర్తుచేశారు. కొత్తగా మరికొంత మంది రైతులు వ్యవసాయ విద్యుత్ సర్వీసుల కోసం వేచిచూస్తున్నందున అదనంగా మరో 600 ట్రాన్స్ ఫార్మర్లను కేటాయించాలని విన్నవించారు. ఎమ్మెల్యే విన్నపం మేరకు మంత్రి సానుకూలంగా స్పందిస్తూ, దశల వారీగా ట్రాన్స్ ఫార్మర్లను రాయదుర్గానికి ప్రత్యేక ప్రాధాన్యమిచ్చి కేటాయిస్తామని మంత్రి హామీ ఇచ్చారు

## ఉరవకొండ నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయం నందు ఆత్మీయ సమావేశం

- క్షేత్రస్థాయిలో జనసేన పార్టీ బలోపేతం చేయడానికి కృషి చేద్దాం
- ఉరవకొండ జనసేన పార్టీ ఇన్చార్జ్ గౌతమ్ కుమార్

కూడేరు, జనవరి 23 (అనంత ప్రభ
ఉరవకొండ జనసేన పార్టీ కార్యాలయం నందు శుక్రవారం రోజు న ఉరవకొండ జనసేన పార్టీ ఇంచార్జ్ గౌతమ్ కుమార్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ గౌతం కుమార్ మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్" ఆశయాలు, జనసేన పార్టీ సిద్ధాంతాలు ఉరవకొండ నియోజకవర్గం లో బలోపేత దిశగా జన సైనికులు కలిసి మెలిసి ఐదు మండలాల్లో అన్ని గ్రామాల్లో పార్టీ బలోపేతం కొరకు జనసైనికులు పాటుపడాలని తెలియజేశారు. అదేవిధంగా కూటమి జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులతో ఐక్యంగా ఉండాలంటూ తెలియజేశ-ారు.జనసేన పార్టీ రాష్ట్ర జనసేన పార్టీ ఆదేశాల మేరకు, నూతన మండల కమిటీలు, మరియు గ్రామస్థాయిలో కమిటీలు, వార్డు ఇంచార్జలు త్వరలో పూర్తిస్థాయిలో నిర్మించడం జరుగుతుందనీ చర్చించడం జరిగింది. మరియు అలానే రాబోయే రోజులలో స్థానిక సంస్థల ఎన్నికలలో ఎలా ముందుకు వెళ్ళాలో ఈ సమావేశంలో తెలియచేయడం జరిగింది. మరియు క్షేత్రస్థాయిలో జనసేన పార్టీ బలోపేతానికి కృషి



చేయవలసిందిగా నియోజవర్గ నాయకులకు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఉరవకొండ మండల కన్వీనర్ చంద్రశేఖర్, వజ్రకరూరు మండల కన్వీనర్ అచనల కేశవ్, కూడేరు మండల కన్వీనర్ నాగేష్, బెలుగుప్ప మండల కన్వీనర్ సుధీర్, నాయకులు దేవేంద్ర, రాజేష్, హరి శంకర్ నాయక్, రమేష్, తిలక్, మల్లికార్జున, నీలకంత, మణి కుమార్, అనిల్, బోగేష్, సోము, ధనంజయ్, భద్ర, రమేష్, బీమా, రమణ, అభి, శేఖర్, వర్మ, తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు

అనంతపురం, జనవరి 23 (అనంత ప్రభ)
దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. నారా లోకేష్ గారి పుట్టినరోజు వేడుకల సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. అనంతపురం అర్బన్ నూతన టిడిపి కార్యాలయంలో నిర్వహించిన వేడుకలలో పెద్ద ఎత్తున పాల్గొన్న టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. టిడిపి సీనియర్ నాయకులతో కలిసి భారీ కేక్ కట్ చేయించి వేడుకలను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రారంభించారు.మంత్రి లోకేష్ పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వాసుపత్రి వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బళ్లారి బై-పాస్, రైల్వే స్టేషన్, గుత్తి రోడ్ లోని అన్న క్యాంటీన్లలో ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి సొంత ఖర్చులతో మూడు పూటలా ఉచిత భోజనం ఏర్పాటు చేయించారు. అన్న క్యాంటీన్లలో భోజనాలు వడ్డించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు వడ్డించారు. నారా లోకేష్ గారి యువ గళం పాదయాత్ర రాష్ట్ర దశాదిశను మార్చిందని ఎమ్మెల్యే దగ్గుపాటి



ప్రసాద్ తెలిపారు. రాష్ట్రంలో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు వస్తున్నాయన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం అహర్నిశలు మంత్రి నారా లోకేష్ పరితపిస్తున్నారన్నారు. దావోస్ లో ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ పర్యటన సాగిస్తున్నారన్నారు. ఇప్పటికే రాష్ట్రానికి పెద్ద ఎత-్తున పెట్టుబడులు వస్తున్నాయన్నారు. లక్షల కోట్ల పెట్టుబడులు, లక్షల మందికి ఉద్యోగాలు అవకాశాలు నారా లోకేష్ కల్పిస్తున్నారన్నారు. ఆయన నాయకత్వంలో మేము మరింత అభివృద్ధి దిశగా ముందుకు వెళ్తామని ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ స్పష్టం చేశారు

## మైనారిటీ బాలికలకు ఆశ్రమ పాఠశాలకై వినతి : సీఎం.ను కోరిన కాలవ

రాయదుర్గం , జనవరి 23 (అనంత ప్రభ)
రాయదుర్గం లో ముస్లిం మైనారిటీ బాలికల కోసం ఆశ్రమ పాఠశాలను మంజూరు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబును ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విన్నవించారు. వెలగపూడి సచివాలయంలో శుక్రవారం సాయంత్రం ఆయన ముఖ్యమంత్రిని కలసి వివిధ అంశాలపై వినతి పత్రాలు సమర్పించారు. అత్యంత వెనుకబడ్డ రాయదుర్గం నియోజకవర్గంలో ముస్లిం మైనార్టీలు ఎక్కువగా ఉన్నారని వివరించారు. వారిలో చాలామంది పేదరికంలో మగ్గుతున్నందున బాలికలు చదువుల్లో వెనకబడిపోతున్నారని తెలిపారు. ఈ ప్రాంతంలో మైనారిటీ బాలికల కోసం ప్రత్యేక ఆశ్రమ ప్రార్థశాల ఏర్పాటు చేయాలని 2014-19 మధ్యకాలంలోనే తాను కోరిన విషయాన్ని ఆయనకు గుర్తు చేశారు. అయితే అనంతరం అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం దాని గురించి పట్టించుకోలేదన్నారు. రాయదుర్గం ప్రాంతంలో ముస్లిం మైనార్టీల పరిస్థితినీ దృష్టిలో ఉంచుకొని మైనార్టీ బాలికల కోసం జన వికాస్ పథకం కింద ప్రత్యేక ఆశ్రమ పాఠశాలను మంజూరు చేయాల్సిందిగా విన్నవించారు.

రాయదుర్గం నుండి కర్ణాటకకు వెళుతున్న ఆర్టీసీ పల్లె వెలుగు బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని విన్నవించారు.



కర్ణాటకకు అత్యంత చేరువలో రాయదుర్గం ప్రాంతం ఉందని వివరించారు. కనేకల్, బొమ్మనహాల్, డి హీరేహాల్ మండలాలు బళ్లారికి అతి చేరువలో ఉన్నాయని తెలియజేశారు. రాయదుర్గం నుండి బళ్లారికి 60 కిలోమీటర్ల దూరం ఉండగా, అందులో 48 కిలోమీటర్లు ఆంధ్ర రాష్ట్ర సరిహద్దు, 12 కిలోమీటర్లు కర్ణాటక వెళ్లాల్సి ఉంటుందని వివరించారు. రాయదుర్గం నుండి వివిధ మార్గాల్లో 18 పల్లె వెలుగు సర్వీసులు బళ్లారీకి వెళ్తున్నా, అంతర్రాష్ట్ర సర్వీసుల దృష్ట్యా వాటిలో మహిళలకు ఉచిత ప్రయాణం అనుమతించడం లేదని పేర్కొన్నారు. ఆంధ్ర రాష్ట్ర సరిహద్దు వరకైనా ఉచిత ప్రయాణానికి మహిళలకు అవకాశం కల్పించాలన్నారు. అలాగే మురిడి -నేమకల్లు పవిత్ర పుణ్యక్షేత్రాల మధ్య తాను ప్రారంభించిన బస్సును రద్దు చేశారని, దాన్ని తిరిగి పునరుద్ధరించాలని కోరారు

## స్టార్ ప్యారడైజ్ హైస్కూల్‌లో వసంత పంచమి వేడుకలు




యాడికి, జనవరి 23 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని స్టార్ ప్యారడైజ్ హైస్కూల్‌లో వసంత పంచమి వేడుకలను శుక్రవారం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చదువుల తల్లి సరస్వతి దేవి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వసంత పంచమి పండుగ విశిష్టత, విద్య ప్రాముఖ్యతపై ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. చిన్నారులతో అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించి, విద్యాభ్యాసానికి శుభారంభం చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజ్‌మెంట్ సభ్యులు నాగేంద్ర, రంగ, ఇలాహి పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయులు జ్ఞానేశ్వరి, కుమారి, క్రిష్ణవేణి, రాణి, అమరావతి, అరుణ, రూప, అంజు, ఇమాంబీ, శశినేత్ర, పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

## అగాపే వృద్ధాశ్రమంలో అన్నదానం



యాడికి, జనవరి 23 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే వృద్ధాశ్రమంలో నిరాశ్రయులకు జూటూరు రజాక్ కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జూటూరు మహబూబ్ బాషా రెండవ వర్ధంతి జ్ఞాపకార్థం ఆయన తమ్ముడు జూటూరు రజాక్ (స్టాంపుల రైటర్) తన కుటుంబ సభ్యులతో కలిసి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జూటూరు రజాక్, ఆయన భార్య షహారాబాను, కుమారులు హర్షద్, ఫిరోజ్, సోయఫ్, జూటూరు సోదరులు మరియు ఇతర కుటుంబ సభ్యులు పాల్గొని ఆశ్రమంలోని నిరాశ్రయులందరికీ స్వయంగా భోజనాలు వడ్డించారు. తన అన్న జ్ఞాపకార్థం ఈ విధంగా అన్నదానం చేయడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని జూటూరు రజాక్ తెలిపారు.

## అగాపే వృద్ధాశ్రమంలో అన్నదానం



యాడికి, జనవరి 22 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రములోని రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే వృద్ధాశ్రమంలో వెన్నపూస రామాంజనేయులురెడ్డి 3వ వర్ధంతిని పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆయన జ్ఞాపకార్థంగా భార్య వెన్నపూస నాగ సునీత, కుమారుడు హరినాథ్ రెడ్డి, కుమార్తె తన్మయి కుటుంబ సభ్యులతో కలిసి ఆశ్రమంలోని నిరాశ్రయ వృద్ధులందరికీ భోజన సదుపాయం కల్పించారు. గతములో కూడా వెన్నపూస కుటుంబం వర్ధంతి నిమిత్తం రెండు సార్లు అగాపే వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం విశేషం. వారి సేవాభావాన్ని కొనియాడుతూ ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్‌తో పాటు ఆశ్రమంలోని వృద్ధులందరూ వెన్నపూస కుటుంబ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు

## లీలావతి వృద్ధాశ్రమంలో అన్నదానం



యాడికి, జనవరి 23 (అనంత ప్రభ)
యాడికి మండలం రాయలచెరువు గ్రామంలోని లీలావతి వృద్ధాశ్రమంలో రాయలచెరువు గ్రామానికి చెందిన డి సాయికృష్ణ జన్మదినము సందర్భంగా భార్య ఉమాదేవి, కుమారుడు రాజేష్ ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని ఆశ్రమ నిర్వాహకురాలు పరిమి కృష్ణవేణి తెలిపారు. ఈ సందర్భంగా పరిమి కృష్ణవేణి మరియు ఆశ్రమంలోని వృద్ధులు సాయికృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు

## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



యాడికి, జనవరి 23 (అనంత ప్రభ)
యువనేత, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ నారా లోకేష్ జన్మదిన వేడుకలను యాడికి మండల తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, జేసీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని లోకేష్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, టిడిపి మండల కన్వీనర్ దడియాల ఆది, టిడిపి నాయకులు రుద్రమ నాయుడు, మాదాల అనిల్, విశ్వనాథ్, గుండా నారాయణస్వామి, తిరంపురం నీలకంఠ, వెలిగండ్ల ఆదినారాయణ, మేస్త్రి చంద్ర, దాసరి తిరు, మాయకుంట్ల నారాయణ స్వామి, బద్దెల రాముడు, రహంతుల్లా, సుభాన్, చంద్ర, సెల్ పాయింట్ చాంద్, ఫైబర్ చందు తదితరులు పాల్గొన్నారు

## మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్న తెదేపా నాయకులు నాయకులు




కూడేరు, జనవరి 23 (అనంత ప్రభ)
కూడేరు మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయ ఆవరణం నందు శుక్రవారం రోజున రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాల మేరకు రాష్ట్ర తెదేపా సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు సూచనతో మండల డీలర్ల సంఘం అధ్యక్షులు పూజారి రాజు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పుట్టినరోజు సందర్భంగా మండల డీలర్లు, తెదేపా నాయకులు అందరూ కలిసి కేకులు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల డీలర్ సంఘం అధ్యక్షులు పూజారి రాజు, డీలర్ల మాజీ సంఘం అధ్యక్షులు చంద్రన్న, ఎంఎం హళ్లి తెదేప నాయకులు వన్నూరు స్వామి, జయపురం డీలర్ నాగభూషణం తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా యువగలం రథసారధి మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుక



ఆత్మకూరు, జనవరి 23 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండల కేంద్రంలోని తెదేపా పార్టీ కార్యాలయం నందు యువగళం రథసారథి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్య మరియు ఐటీ శాఖల మంత్రివర్యులు నారా లోకేష్ బాబు 43వ జన్మదిన వేడుకలను తెదేపా నాయకులు ఘనంగా జరుపుకున్నారు. మంత్రి నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆత్మకూరు మండల కేంద్ర పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి ,హాస్పెటలో పండ్లు బ్రేడ్లు, మున్సిపాలిటీ కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణి, అన్నదాన కార్యక్రమం నిర్వహించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఆత్మకూరు మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు, హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ బాబు, మాజీ కన్వీనర్లు పిల్లల వేణుగోపాల్ సూర్యనారాయణ హనుమంతు చౌదరి, మాజీ జడ్పిటిసి కుల్లాయప్ప, వాల్మీకి సాధికారిక సారథి కందుల ఓబుళపతి, మండల ప్రధాన కార్యదర్శి నరసింహ చౌదరి, హిందూపురం పార్లమెంట్ మహిళా కార్యదర్శి వడ్డే సరళ, గ్రామ కమిటీ అధ్యక్షులు ఏకాంత్, రాజా రమేష్, వేణుగోపాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి, దాలి నరసింహులు, మల్లన్న, ఆచారి సూర్యనారాయణ, ఉమాపతి, బచ్చులన్న, బ్రహ్మయ్య, శ్రీనివాసులు, రామదాసు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించిన మండల తెదేపా నాయకులు



కూడేరు, జనవరి 23 (అనంత ప్రభ)
రాష్ట్ర ఐటీ మరియు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ 43 వ జన్మదిన వేడుకలను ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మరియు తెదేపా సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు సూచన మేరకు తెలుగు దేశంపార్టీ నాయకులు కూడేరు మండల కేంద్రంలో నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. గొట్టుకూరు గ్రామ సమీపన అనాథ ఆశ్రమం, మరియు లెప్రసి కాలనీ లో పండ్లు, బ్రెడ్లు , బిస్కెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూడేరు సర్పంచ్ లలితమ్మ టీడీపీ నాయకులు మండల కన్వీనర్ మురళి, బాట వేంకటేశులు, బొమ్మయ్య, జయప్రకాష్ గౌడ్, నారాయణ స్వామి, భాస్కర్ గౌడ్, చంద్ర మోహన్ నాయుడు, గొల్ల వేంకటేశులు, శ్రీదర్, సుధాకర్, కదిరెప్పగారి వెంకటేశులు , అంకె భీమన్న,పుట్టా నరేష్, ఎడమల ధనుంజయ, కదిరెప్ప గారి ఓంకార్ , గంటముక్కల రమేష్, కుమార్ గౌడ్, కుమ్మర సుబ్రమణ్యం, ఆశా, ముట్టల అక్కులప్ప , నారాయణ స్వామి, మసూద్ వలి, చిన్న ఈశ్వరయ్య, డీలర్ శివా నాయక్, జనసేన పార్టీ రాము,గండి రామాంజనేయులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విజన్‌లో ఘనంగా నేతాజీ జయంతి, వసంత పంచమి వేడుకలు






యాడికి, జనవరి 23 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని విజన్ విద్యాసంస్థల్లో శుక్రవారం స్వాతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి మరియు వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ జీవిత చరిత్ర, చేసిన త్యాగాలు, దేశ స్వాతంత్ర్య సాధనలో పోషించిన కీలక పాత్రపై అవగాహన కల్పించారు. మీ రక్తాన్ని ఇవ్వండి, నేను మీకు స్వతంత్రాన్ని ఇస్తాను అనే నినాదంతో యుద్ధ ఖైదీలను, తోట కూలీలను ఉత్తేజపరిచి భారత జాతీయ సైన్యం (ఆజాద్ హింద్ ఫౌజ్) మరియు ఇండియన్ ఫార్వార్డ్ బ్లాక్‌ను స్థాపించి ఆంగ్లేయులపై దీటుగా పోరాడిన ధైర్యశాలి నేతాజీ అని విజన్ కరస్పాండెంట్ విశ్వనాథ్ విద్యార్థులకు వివరించారు. గాంధీజీ సిద్ధాంతాలతో భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ, భారత స్వాతంత్ర్య లక్ష్యాన్ని సాధించేందుకు జర్మనీ, జపాన్ వంటి దేశాలతో దౌత్య సంబంధాలు మెరుగుపరచి అంతర్జాతీయ మద్దతు కూడగట్టిన మహానుభావుడు నేతాజీ అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో విజన్ విద్యాసంస్థల విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం పాల్గొని నేతాజీకి ఘన నివాళులు అర్పించారు.

## ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు



అనంతపురం, జనవరి 23 (అనంత ప్రభ)
దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. నారా లోకేష్ గారి పుట్టినరోజు వేడుకల సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. అనంతపురం అర్బన్ నూతన టిడిపి కార్యాలయంలో నిర్వహించిన వేడుకలలో పెద్ద ఎత్తున పాల్గొన్న టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. టిడిపి సీనియర్ నాయకులతో కలిసి భారీ కేక్ కట్ చేయించి వేడుకలను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రారంభించారు. మంత్రి లోకేష్ పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వాసుపత్రి వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బళ్లారి బైపాస్, రైల్వే స్టేషన్, గుత్తి రోడ్ లోని అన్న క్యాంటీన్లలో ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి సొంత ఖర్చులతో మూడు పూటలా ఉచిత భోజనం ఏర్పాటు చేయించారు. అన్న క్యాంటీన్లలో భోజనాలు వడ్డించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు వడ్డించారు. నారా లోకేష్ గారి యువ గళం పాదయాత్ర రాష్ట్ర దశాదిశను మార్చిందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. రాష్ట్రంలో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు వస్తున్నాయన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం అహర్నిశలు మంత్రి నారా లోకేష్ పరితపిస్తున్నారన్నారు. దావోస్ లో ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ పర్యటన సాగిస్తున్నారన్నారు. ఇప్పటికే రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయన్నారు. లక్షల కోట్ల పెట్టుబడులు, లక్షల మందికి ఉద్యోగాలు అవకాశాలు నారా లోకేష్ కల్పిస్తున్నారన్నారు. ఆయన నాయకత్వంలో మేము మరింత అభివృద్ధి దిశగా ముందుకు వెళ్తామని ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ స్పష్టం చేశారు

## అప్పర్ పెన్నర్ ఎత్తిపోతుల పథకం పునః ప్రారంభించనున్న ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ



ఆత్మకూరు, జనవరి 23 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండల కేంద్రానికి సమీపంలోని పంప్ హౌస్ ను 25వ తేదిన మాజీ మంత్రి ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ, ముఖ్య అతిధి గా హాజరై "పరిటాల రవీంద్ర అప్పర్ పెన్నార్ " పథకాన్ని పునః ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం రోజున హంద్రీనీవా ఎస్సీ రాజ స్వరూప్కుమార్,అధికారులు, నాయకులు తో కలిసి పున్న ప్రారంభం చేసే పంప్ హౌస్ నిర్మాణం ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఈలు, ఏఈలు,రాప్తాడు మార్కెట్ యార్డ్ చైర్మన్ సుధాకర్ నాయుడు, మండల కన్వీనర్ శ్రీనివాసులు, హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ బాబు, రాష్ట్ర డైరెక్టర్ వెంకటనారాయణ, ప్రధాన కార్యదర్శి నరసింహ చౌదరి,హనుమప్ప చౌదరి, అక్కులన, నరసింహులు, కార్తీక్, బొమ్మయ్య,వలి, మెగాకంపెనీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## భూ రీసర్వే కార్యక్రమాన్ని తనిఖీ చేసిన డి ఆర్ ఓ



కూడేరు, జనవరి 23 (అనంత ప్రభ)
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూ రీసర్వే కార్యక్రమం ఇటీవల కూడేరు మండల పరిధిలోని గొటుకూరు రెవెన్యూ గ్రామంలో నిర్వహిస్తున్న భూ రీ సర్వే కార్యక్రమాన్ని శుక్రవారం రోజున డిఆరఓ మలోల భూ రీ సర్వే ను తనిఖీ చేశారు. ఈ భూ రీసర్వే కార్యక్రమానికి భూములు ఉన్న రైతులందరు హాజరై భూమి యొక్క సరిహద్దులను భూ రీసర్వే అధికారులకు చూపించి సర్వే చేయించుకోవాలని తెలియజేశారు. ఈ అవకాశాన్ని భూములున్న రైతులందరూ తప్పక సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ తహశీల్దారు మహబూబ్ బాషా, రీ సర్వే డిప్యూటీ తహశీల్దారు ప్రసాద్, మండల సర్వేయరు, అసిస్టెంట్ సర్వేయర్లు, వీఆర్వోలు, వి ఆర్ ఎ లు, రైతులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు




కూడేరు, జనవరి 23 (అనంత ప్రభ)
కూడేరు మండల పరిధిలోని చోళ సముద్రం గ్రామంలో నందు రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాల మేరకు రాష్ట్ర తెదేపా సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు సూచనతో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను గ్రామ సర్పంచ్ వడ్డే రమాదేవి భర్త రాజు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ యూత్ నాయకులు ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా తెదేపా నాయకులు అందరూ కలిసి బాన సంచాలను కాల్చి కేకులు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వడ్డే రాజు, బోయ ప్రకాష్ , నటరాజ్, విష్ణు, చంద్ర, రాజేష్, ముత్యాలప్ప , కార్యకర్తలు పార్టీ శ్రేణులు,తెలుగు యువత తదితరులు పాల్గొన్నారు

## శివదీక్ష స్వాములకు మధ్యాహ్న బిక్ష ఏర్పాటు



యాడికి, జనవరి 23 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని శ్రీ భోగ లింగేశ్వర స్వామి దేవస్థానం పాత శివాలయంలో శుక్రవారం శివదీక్ష స్వాములకు మండల కేంద్రానికి చెందిన కృష్ణకుమార్ నాయుడు మధ్యాహ్న బిక్ష ఏర్పాటు చేశారు. మాఘమాసం సందర్భంగా ఆలయంలో ప్రతిరోజూ శివునికి పంచామృతాభిషేకాలు, విశేష పూజలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శివదీక్ష స్వాములకు భిక్ష ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శివదీక్ష స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



## స్థాయికి మించి వైద్యం చేస్తే చర్యలు



యాడికి, జనవరి 23 (అనంత ప్రభ)
గ్రామీణ ప్రాంతాల్లోకి కొంతమంది ఆర్ ఎం పీ డాక్టర్లు వెళ్లి తమ అర్హతలకు మించి వైద్య సేవలు అందిస్తున్నారనే ఆరోపణలు ఆందోళనకు గురి చేస్తున్నాయి. ముఖ్యంగా సాధారణ చికిత్సతో తగ్గే చిన్నచిన్న రోగాలకు కూడా అనవసరంగా సూదులు, సెలైన్ బాటిళ్లు, అలాగే అత్యంత ప్రభావితమైన మందులను వినియోగిస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ అంశంపై యాడికి ప్రభుత్వ మెడికల్ అధికారి డాక్టర్ పరమేష్‌ను వివరణ కోరగా కొంతమంది ఆర్ ఎం పీ డాక్టర్లు వైద్య నిబంధనలను పక్కనపెట్టి, అనుమతించిన పరిధిని మించి చికిత్సలు చేస్తున్నారనే సమాచారం అక్కడక్కడా వస్తోందన్నారు. అర్హతకు మించి వైద్యం చేయడం చట్టరీత్యా నేరమని, ముఖ్యంగా సూదులు, సెలైన్, శక్తివంతమైన ఔషధాల వినియోగంలో అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అలాగే గ్రామీణ ప్రజలు కూడా అనధికార వైద్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని, తీవ్రమైన ఆరోగ్య సమస్యలు ఎదురైతే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆశ్రయించాలని,ప్రజల ప్రాణాలు అమూల్యమైనవని, వైద్యం విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం తగదని పేర్కొన్నారు

## భావితరాల భవిష్యత్తు సారధి...నారా లోకేష్



శింగనమల, జనవరి 23 (అనంత ప్రభ)
స్వర్ణాంధ్ర ప్రదేశ్ సాధనే ధ్యేయంగా రాష్ట్ర భవితకోసం దీక్షబూనిన మహర్షి,తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ ఉ మానవ వనరుల శాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ జన్మదిన వేడుకలు శుక్రవారం మండల కేంద్రంలోని ఆత్మ రామ దేవాలయం నందు తెలుగు తమ్ముళ్లు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ యం ఆదినారాయణ. శింగనమల ఆయకట్టు చైర్మన్ బోయ సత్యనారాయణ. కురాకు రాముడు. మహేష్ యాదవ్. కాయల సురేష్ యాదవ్. గొల్లప్ప. రాజబాబు. బాలకృష్ణ యాదవ్. డి నారాయణస్వామి. చంద్రహాస. ఏరి స్వామి. గంటా నారాయణస్వామి. తాతయ్య. నరేష్. ముని . రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బుక్కరాయసముద్రం మండలంలోని పి ఏకాలనీ నందు పారిశుధ్య కార్యక్రమాలు



శింగనమల, జనవరి 23 (అనంత ప్రభ)
(స్వచ్ఛభారత్) ప్రోగ్రాం నిర్వహించడం జరిగినది.. ఈ పోగ్రామ్ కు ఎంపీడీవో పాల్గొని పి ఏ కాలనీ పర్యటించారు..అలాగే ఈ కార్యక్రమం లో ఎంపీడీవో సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ తరిమెల, రామాంజనేయులు, పంచాయతీ కార్యదర్శి రామ్ సతీష్ పాల్గొన్నారు. పి ఏ కాలనీలోని పారిశుధ్య కార్మికులతో కలిసి స్వచ్ఛభారత్ పాల్గొని అలాగే కాలనీలోని పరిసరాల ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని కాల్ నివాసులకు చైతన్యం చేపట్టడం జరిగినది

## వాడ వాడాలా నారా లోకేష్ పుట్టినరోజు సంబరాలు



అనంతపురం , జనవరి 23 (అనంత ప్రభ)
అనంతపురం యం. జి. కాలనీ (ఎర్రనెలకొట్టాల ). ఒకటావ డివిజన్ నందు తెలుగుదేశం కార్యకర్తలు అభిమానుల మధ్యన రాష్ట్ర విద్య శాఖ మంత్రి. నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా తెలుగుదేశం మాజీ కార్పొరేటర్ చంద్ర మౌళి, బిల్డర్ రాము ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి తమ నాయకుడికి కోసం తాము చేస్తున్న పుట్టినరోజు కాలనీ వాసుల మధ్య నారా లోకేష్ పుట్టినరోజు ను ఒక పండుగల చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం తెలుగుదేశం కార్యకర్తలు, అభిమానులు బోయ నగేష్ వెంకటేష్ మరియు తెలుగుదేశం మిత్ర బృదాం ఈ పుట్టినరోజు కార్యక్రమం లో పాలుగోన్నారు.

## రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు పండుగ



అనంతపురం , జనవరి 23 (అనంత ప్రభ)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ గారి పుట్టినరోజు సందర్భంగా బుక్కరాయసముద్రం మండల పరిధిలోని చెన్నంపల్లి గ్రామంలో నిర్వహించిన మహిళలకి చీరల పంపిణీ కార్యక్రమం లో ఏ. డి. సి. సి. బ్యాంకు చైర్మన్ ముంటి మడుగు కేశవరెడ్డి గారు మరియు టిడిపి కార్యనిర్వహణ కార్యదర్శి కాట్టప్ప గారి రామలింగారెడ్డి గారు మరియు యం. ఎస్. యం. ఈ. పి. సి చైర్మన్ చౌడికి కృష్ణ గారి సహకారంతో కేక్ కట్ చేసి, 1000 మంది మహిళ లకు చీరలు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మల్లికార్జున రెడ్డి గారు మరియు గ్రామ ప్రజలు టిడిపి కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేస్తూ ఈ కార్యక్రమం తెలుగుదేశం కార్యకర్తలు మహిళలు భారీ సంఖ్య లో పాలుగొని నారా లోకేష్ పుట్టినరోజు ఒక పండుగల జరుపుకొన్నారు.

## కన్నులపండువగా శ్రీ శ్రీ శ్రీ లక్ష్మి వెంకటేశ్వర్లు స్వామి బ్రహ్మ రథోత్సవం



కళ్యాణదుర్గం , జనవరి 23 (అనంత ప్రభ)
ఈ రోజు కుందుర్పి మండల కేంద్రం లో శ్రీ లక్ష్మి వెంకటేశ్వర్లు స్వామి ఆలయం వద్ద శుక్రవారం స్వామివారి బ్రహ్మరథోత్స వ వేడుక కన్నులపండువగా సాగింది. ఉద యం 5గంటలకే అర్చకులు ఆలయంలో మూ లవిరాట్□కు పలు అభిషేకాలు, అలంకరణలు చేశారు.
అనంతరం మహాగణపతిపూజ, శ్రీ లక్ష్మి వెంకటేశ్వర్లు స్వామి, వార్ల అష్టోత్తరణ నామావళి పారాయ ణం చేశారు. తర్వాత మధ్యాహ్నం, 02:00 గంటలకు స్వామివారి మడుగు తేరును లాగారు.
కుందుర్పి మండల కేంద్రంలో శ్రీ లక్ష్మి వెంకటేశ్వ-ర్లు స్వామి, బ్రహ్మ రాథోత్సావనికి ముఖ్య అతిథిగా, మాజీ పార్లమెంట్ సభ్యులు, కళ్యాణదుర్గం అసెంబ్లీ నియోజకవర్గం సమన్వయా కర్త, డా. తలారి రంగయ్య గారు, పాల్గొన్నారు. ఈ వేడుకల్లో మాజీ పార్లమెంట్ సభ్యులు, కళ్యాణదుర్గం అసెంబ్లీ నియోజకవర్గం, సమన్వయా కర్త, డాక్టర్. తలారి రంగయ్య స్వామి వార్లకు, ప్రతేకంగా పూజలు, చేయించి, స్వామి వారిని దర్శించుకున్నారు.
బ్రహ్మోత్సవాల్లో పాల్గొనేందుకు, కుందుర్పి మండల కేంద్రానికి, చేరుకొన్న తలారి రంగయ్య గారిని, మండలం లోని, వై. యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ, నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు.
శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న అనంతరం, ఆలయ అర్చకులు, మాజీ పార్లమెంట్ సభ్యులు, కళ్యాణదుర్గం నియోజకవర్గం వైఎసఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, డాక్టర్ తలారి రంగయ్య గారిని, ఆలయ మర్యాదలతో, స్వామి తీర్థప్రసాదాలు, అందజేశారు. తరువాత స్వామి వార్లు మంత్రోచ్ఛ రణ,ల మధ్యన డా! తలారి రంగయ్య గారికి, స్వామి వార్ల, ఆశీర్వచనలు అందించారు.
సాయంత్రం స్వామివారి ఉత్సవ మూర్తిని రథంపై కొలువుతీర్చి గ్రామమంతా ఊరేగించారు. రథోత్సవం సందర్భంగా భక్తులు పెద్దసంఖ్యలో హాజరువతారు.
ఈ కార్యక్రమం లో స్థానిక వై యస్. ఆర్. కాంగ్రెస్ పార్టీ,సర్పంచ్ మారుతేశ్వరి రామ్మూర్తి, ఎంపీపీ కమల నాగరాజు, వైస్ ఎంపీపీలు, బీమ్ రెడ్డి, శ్రీ లక్ష్మి అజయ్ బాబు, మండల కన్వీనర్, హనుమంత రాయుడు, సెట్టూరు, మండలం అబ్జార్వర్,వన్నూర్ రెడ్డి, సర్పంచులు, గౌని ప్రభాకర్, విజయ్ కుమార్, అత్తావుల్లా, గంగాధర్, జగన్,ఎంపీటీసీ డాక్టర్ ఈరన్న,మాజీ వాల్మీకి స్టేట్, డైరెక్టర్, పాలక్షి,మరియు రాష్ట్ర, జిల్లా, తాలూకా, మండల, గ్రామ, కమిటీల, అధ్యక్షులు, కార్యదర్శులు,మాజీ ప్రజా ప్రతినిధులు, నాయుకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున, పాల్గొన్నారు

## పరిటాల రవి 21వ వర్ధంతికి వెంకటాపురంలో భారీ ఏర్పాట్లు



అనంతపురం , జనవరి 23 (అనంత ప్రభ)
మాజీ మంత్రి, టిడిపి నాయకుడు స్వర్గీయ పరిటాల రవీంద్ర మరణించి 21 ఏళ్లు పూ-ర్తయింది. 2005సం, జనవరి 24న ప్రత్యర్థుల చేతిలో హత్యకు గురైన పరిటాల రవీంద్ర నేటికీ ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచే ఉన్నారు. ప్రతి ఏటా ఆయన వర్ధంతి కార్యక్రమానికి వచ్చే అభిమాన సందోహం చూస్తే ఆయన పట్ల ప్రజలకు ఉన్న అభిమానం ఎలాంటిదో అర్థమవుతుంది. శనివారం రోజు రామగిరి మండలం వెంకటాపురంలో పరిటాల రవి 21వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఇందు కోసం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ ఏర్పాట్లను పరిశీలించారు. బెంగళూరు నుంచి తెప్పించిన పూలతో పరిటాల ఘాట్ ను ప్రత్యేకంగా అలంకరింస్తారు. ప్రతి ఏటా వర్ధంతి రోజున అన్నదానం చేయడం ఆనవాయితీగా వస్తోంది. వేలాదిమందికి జరిగే ఈ అన్నదాన కార్యక్రమానికి సంబంధించిన వంటలు చేసే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సునీత తన కుటుంబ సభ్యులతో కలిసి పొయ్యి వెలిగించి ప్రారంభించారు. అనంతపురం జిల్లా నుంచే కాకుండా రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి అభిమానులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు తరలిరానున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు కూడా గట్టి భద్రతా చర్యలు చేపట్టారు. ట్రాఫిక్ కి ఎక్కడా అంతరాయం కలగకుండా పోలీసులు ముందస్తుగా జాగ్రత్తలు తీసుకున్నారు. శనివారం ఉదయం పరిటాల కుటుంబ సభ్యులు నివాళి అర్పించిన తర్వాత వర్ధంతికి సంబంధించిన కార్యక్రమాలు ప్రారంభమవుతాయి.....

## హంద్రీ--నీవా ప్రాజెక్ట్ ద్వారా రాయలసీమకు సరికొత్త రికార్డు నీటి సరఫరా



అనంతపురం , జనవరి 23 (అనంత ప్రభ)
కూటమి ప్రభుత్వం హంద్రీ--నీవా ప్రాజెక్ట్ ద్వారా కేవలం 190 రోజుల్లోనే 40.109 టీఎంసీల నీటిని రాయలసీమ జిల్లాల రిజర్వాయర్లు, చెర-ువులకు తరలించి ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ శాఖ చరిత్రలో సరికొత్త రికార్డు సృష్టించింది. ప్రాజెక్ట్ డిజైన్ సామర్థ్యాన్ని మించి తొలిసారిగా ఇంత భారీ స్థాయిలో నీటిని డ్రా చేయడం విశేషం.
గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 1 నుంచి 6 పంపుల వరకు సామర్థ్యాన్ని పెంచగా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం 6 పంపుల నుంచి 12 పంపుల వరకు విస్తరించి, హంద్రీ--నీవా కాలువ విస్తరణ పనులను కేవలం 100 రోజుల్లోనే రికార్డు స్థాయిలో పూర్తి చేసింది.
హంద్రీ--నీవా విస్తరణ పనులను వేగవంతంగా చేపట్టి రాయలసీమకు నిరంతర నీటి సరఫరా కల్పించి, పంటలకు జీవం పోసినందుకు ఆర్థిక మంత్రి శ్రీ పయ్యావుల కేశవ్ గారు, జలవనరుల శాఖ మంత్రి శ్రీ నిమ్మల రామానాయుడు గారు, రోడ్లు ఉ భవనాల శాఖ మంత్రి శ్రీ బి.సి. జనార్దన్ రెడ్డి గారు, రాయదుర్గం శాసనసభ్యులు శ్రీ కాల్వ శ్రీనివాస్ గారు కలిసి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని మర్యాదపూర్వకంగా కలసి కృతజ్ఞతలు తెలిపారు.
ఇదే ఉత్సాహంతో హంద్రీ--నీవా ప్రాజెక్ట్ నుంచి 50 టీఎంసీల నీటిని డ్రా చేసి మరో రికార్డు సాధించాలంటూ గౌరవ ముఖ్యమంత్రి ఆదేశించగా, ఫిబ్రవరి చివరి నాటికి లేదా మార్చి తొలి వారంలోగా లక్ష్యాన్ని చేరుకుంటామని మంత్రుల బృందం స్పష్టం చేసింది.

## రాష్ట్ర విద్య శాఖ మంత్రి నారా లోకేష్ ఘనంగా పుట్టినరోజు. కమ్మూరు నాగరాజు



అనంతపురం , జనవరి 23 (అనంత ప్రభ)
అనంతపురం నగరంలో ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు ఆశాకిరణం, దిక్సూచి, మంత్రి శ్రీ నారా లోకేష్ గారి పుట్టినరోజు సందర్భంగా శ్రీ వెంకటేశ్వరస్వామి గుడిలో అర్చన జరిపించి,గోశాల లో గోమాతలకు పండ్లు వితరణ చేసి, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యములో నూతన అర్బన్ టిడిపి కార్యాలయంలో నిర్వహించిన వేడుకలలోను,జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకలలో జిల్లా అధ్యక్షులు పూల నాగరాజు,ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి,ఇతర నాయకులతో కలిసి పాల్గొని, రాంనగర్ 80 అడుగుల రోడ్డులోను మరియు ప్రభుత్వాసుపత్రి వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్న టీడీపీ నాయకులు కమ్మూరు నాగరాజు..

## సీఎం. చంద్రబాబుకు కృతజ్ఞతలు



రాయదుర్గం , జనవరి 23 (అనంత ప్రభ)
హంద్రీ-నీవా సుజల స్రవంతి ద్వారా రికార్డు సమ-యంలో 40 టీఎంసీ.ల నీటిని తరలించేందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం సాయంత్రం సచివాలయంలో జలవనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడుతో పాటు సీఎం.ను కలిసి వారు ధన్యవాదాలు తెలిపారు. చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధతో మల్యాల నుంచి జీడిపల్లి దాకా ప్రధాన కాలువ సామర్థ్యాన్ని పెంచడం వల్లే 190రోజుల్లో 40 టీఎంసీ.ల నీటిని తరలించడం సాధ్యపడిందని కేశవ్, కాలవ సీఎం. దృష్టికి తెచ్చారు. హంద్రీ-నీవా నీటిని సద్వినియోగం చేసుకోవాలని, సాధ్యమైనన్ని చెరువులను నింపాలని చంద్రబాబు ఆదేశించారు. భవిష్యత్తులో రాయలసీమకు నీటి సమస్యలేకుండా చూస్తామని ఆయన నాయకులకు భరోసా ఇచ్చారు

## మంత్రి నారా లోకేష్ ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించిన టిడిపి నాయకులు సుధాకర్



శింగనమల, జనవరి 23 (అనంత ప్రభ)
ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు సింగనమల మండలం చిన్న జలాలపురం గ్రామంలో ఐటీ ఉ విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన చిన్న జలాలపురం టీడీపీ నాయకులు చిన్న జలాల పురం సుధాకర్ ధనుంజయ ఆదినారాయణ పెద్దన్న నారాయణస్వామి నారాయణ గౌడ్ వెంకటేష్ అక్కులప్ప ప్రసాదు నరసింహులు అంజినప్ప నాగరాజు జింకల నరసింహులు కుల్లాయప్ప సురేష్ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## 16వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమం



అనంతపురం, జనవరి 23 (అనంత ప్రభ)
స్థానిక జిల్లా ప్రజా పరిషత్ ప్రధాన సమావేశ మందిరం నందు ఏర్పాటు చేసిన 16వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి బోయ గిరిజమ్మ గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ గారు ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు విలువ గురించి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో మనకు లభించిన గొప్ప అధికారం ఓటు హక్కు అని, మన దేశాభివృద్ధి మన చేతుల్లోనే ఉంది కాబట్టి ఎటువంటి ఆశలకు, ప్రలోభాలకు లోనుకాకుండా ఓటు వేయాలని, "నేటి ఓటు – రేపటి మన భవిష్యత్తు" కాబట్టి ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు వేసి, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. తదనంతరం జిల్లా ప్రజా పరిషత్ అధికారులు, సిబ్బందితో పాటు ఓటర్ల ప్రతిజ్ఞలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శ్రీ జి.శివ శంకర్ గారు, జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ పరిపాలనాధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు

## జిల్లా తెలుగుదేశం నాయకులు అప్పలస్వామి నాయుడు కు పగాఢ సంతాపం. పులానగరాజు



అనంతపురం , జనవరి 23 (అనంత ప్రభ)
అనంతపురం తెలుగుదేశం పార్టీ నాయకుడు, శాప్ డైరెక్టర్ బొమ్మినేని శివ తండ్రి గారైన అప్పస్వామి నాయుడు గారు నేడు సాయంత్రం శివైక్యం చెందగా నగరంలోని వారి నివాసంలో ఆయన పార్థివదేహానికి టిడిపి జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు గారు, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి గారు, అనంతపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ బల్లా పల్లవి గారు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణకుమార్ గారు, మాజీ జిల్లా అధికారు ప్రతినిధి సరిపూటి రమణ గారు, డాక్టర్ ఉమర్ గారు తదితరులతో కలిసి నివాళులర్పించారు. బొమ్మినేని శివను వారి కుటుంబ సభ్యులకు జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు గారు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## యువనేత నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు



అనంతపురం , జనవరి 23 (అనంత ప్రభ)
తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువగలం రథసారథి నారా లోకేష్ గారి పుట్టినరోజు సందర్భంగా అనంతపురంలోని నారాయణపురం పంచాయతీలో గల వేద గాయత్రి దేవాలయం నందు జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు గారి ఆధ్వర్యంలో ప్రత్యేక హోమం నిర్వహించారు. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు, టిడిపి నాయకులతో కలిసి పూజా కార్యక్రమాలలో పూల నాగరాజు గారు పాల్గొన్నారు. వేద గాయత్రి దేవాలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు

# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దుగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేర-ువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పు-రస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస-్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలే-సుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ..పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటీకి.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్స్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యూరిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మా-త్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోషన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్ మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభిప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com